వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 05 | సంచిక : 030
పేజీలు : 08 | వెల: రూ.5/-
మంగళవారం
డిసెంబర్ 30, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


## దుబాసి నవీన్‌కు సన్మానం



8లో..




# వైకుంఠ శోభ



వివరాలు2,8లో..

- పోటెత్తిన భక్త జనం
- కిక్కిరిసిన వైష్ణవ ఆలయాలు
- ఉత్తరద్వార దర్శనం చేసుకున్న ప్రముఖులు
- బాల వేంకటేశ్వరుడిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ

ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వైష్ణవ ఆలయాలు కిక్కిరిసి పోయాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచే దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు క్యూ కట్టారు. సామాన్యుల నుంచి ప్రముఖుల వరకు స్వామి వారిని దర్శించుకొని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఎటు చూసినా పండుగ వాతావరణం కనిపించింది. ముఖ్యంగా వరంగల్ బట్టల బజార్ లోని బాల శ్రీ వేంకటేశ్వర ఆలయం, కాశీబుగ్గలోని ప్రసిద్ధిగాంచిన రంగనాయక స్వామి దేవాలయం, గోవిందరాజుల గుట్టపై కొలువై ఉన్న గోవిందరాజుల స్వామి, భద్రకాళి రోడ్డులోని సింహాద్రి కొండపై కొలువుదీరిన లక్ష్మీనృసింహ స్వామి, హంటర్ రోడ్డు న్యూ శాయంపేటలోని శ్రీ సంతోష లక్ష్మీనరసింహ స్వామి, వంద ఫీట్ల రోడ్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయం, ఉర్సుగుట్టపై ఉన్న శ్రీ రంగనాయక గోదాదేవి దేవాలయాలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ధర్మసాగర్ మండలం చిల్పూర్ బుగులు వేంకటేశ్వరస్వామి, నర్సింహులపేట వేంకటేశ్వరస్వామి ఆలయం, గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయం, శాయంపేట మండల కేంద్రంలోని శ్రీ మచ్చ గిరి స్వామి సహా పలు ఆలయాల్లో భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసి తరించారు. నగరంలోని బాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. – వరంగల్ వాయిస్, కాశీబుగ్గ



## శ్రీవారి సన్నిధిలో గంట రవికుమార్..

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని బీజేపీ నాయకులతో కలిసి ఆ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంతో ఉండాలని కోరుకున్నట్టు రవికుమార్ చెప్పారు. ప్రజలందరికి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. – వరంగల్ వాయిస్, వరంగల్



6లో..

## సమష్టి కృషితో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన

- జిల్లాలోని పారిశ్రామిక, పని ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్
- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్



8లో..

## ఆందోళన వద్దు.. సరిపడా యూరియా ఉంది

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద



# వైకుంఠ శోభ

- పోటెత్తిన భక్త జనం
- కిక్కిరిసిన వైష్ణవ ఆలయాలు
- ఉత్తరద్వార దర్శనం చేసుకున్న ప్రముఖులు
- బాల వేంకటేశ్వరుడిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ

**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వైష్ణవ ఆలయాలు స్వామి వారి నామ స్మరణతో మారుమోగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తడంతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. ఎటు చూసిన భక్తజన సందోహం కనిపించింది. స్వామి వారిని తనివితీరా దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలి రావడంతో పలు ఆలయాల వద్ద భారీ క్యూలైన్లు కనిపించాయి. ఉత్తర ద్వార దర్శనం చేసుకుని పునీతులయ్యేందుకు భక్తులు పోటీ పడ్డారు. వరంగల్ బట్టల బజార్ లోని శ్రీ బాల వేంకటేశ్వర స్వామి దేవాలయం ఎదుట అర కిలోమీటర్ మేర భక్తులు క్యూ కట్టారు. వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరాముల సురేశ్ ఉత్తర ద్వార దర్శనం చేసుకొని మూలవిరాట్ ను దర్శించుకున్నారు. అనంతరం కాలక్షేప మండపంలో అర్చన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

## ఉత్తర ద్వార దర్శనం..

ఆషాఢ శుద్ధ ఏకాదశి రోజున యోగ నిద్రలోకి వెళ్లిన శ్రీమహా విష్ణువు కార్తీక శుద్ధ ఏకాదశి రోజున యోగనిద్ర వీడి శ్రీదేవి, భూదేవీ సమేతంగా వైకుంఠానికి తిరిగి వచ్చాడని, అప్పుడు ముక్కోటి దేవతలు ఉత్తర ద్వారం చెంత నిలిచి స్వామి దర్శనం చేసుకున్నారని పురాణాలు చెబుతున్నాయి. ఈ కారణంగానే దీనిని ముక్కోటి ఏకాదశిగా పిలుస్తుంటారని పెద్దలు చెబుతున్నారు. ఈ రోజున స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకోవడంతో మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం. అందుకే ముక్కోటి ఏకాదశి సందర్భంగా అన్ని వైష్ణవ క్షేత్రాలలో భక్తుల సందర్శనకు వీలుగా తెల్లవారు జామునుంచే ఉత్తర ద్వారాలు తెరచి ఉంచుతారు. ఉత్తర ద్వారమే వైకుంఠ ద్వారం. ఈ వైకుంఠ ద్వారమే సూర్యుని ఉత్తరాయణ ప్రవేశానికి సూచన. అందుకే ఉత్తర ద్వారం నుంచి విష్ణు దేవుని దర్శించుకున్న వారికి మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం.

## మంత్రి సురేఖకు పూర్ణకుంభ స్వాగతం..

ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరం బట్టల బజార్ లోని శ్రీ బాల వేంకటేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంగళవారం ఉదయం స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు ఆలయ సంప్రదాయ ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పరాశరం శ్రీనివాస చార్యులు ఆధ్వర్యంలో మహదాశీర్వచనం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 50 వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు రాజు స్వీట్స్ వారు 100 కిలోల లడ్డు ప్రసాదం, కొండూరి జ్ఞానేశ్వర్ రావు 100 కిలోల రవ్వ ప్రసాదం, కాళీ సేవా సమితి వారు 100 కిలోల రవ్వ కదంబ ప్రసాదం, శ్రీ శ్రీనివాస పద్మావతి సేవా ట్రస్ట్ వారు మూడు వేల లడ్డూలు, రామకృష్ణ వాటర్ ప్లాంట్ వారు తాగునీటిని పంపిణీ చేశారు. సాయంత్రం 4 గంటల నుంచి శ్రీమద్ భగవద్గీత సామూహిక పారాయణం నిర్వహించినట్లు ఆలయ ఈఓ కిషన్ రావు, చైర్మన్ పరాశరం శ్రీనివాస చార్యులు తెలిపారు. కార్పొరేటర్ గందె కల్పన నవీన్, దేవాదాయ ధర్మాదాయ అసిస్టెంట్ కమిషనర్ సునీతతోపాటు పలువురు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు.



## రంగనాయక స్వామి దేవాలయంలో..

కాశీబుగ్గలోని ప్రసిద్ధిగాంచిన రంగనాయక స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని మంగళవారం ఉదయం నాలుగు గంటలకు ఉత్తర ద్వార దర్శనం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో స్వామి వారిని పూలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఈఓ ఎన్.వెంకట్రావు, రంగనాథ స్వామి దేవాలయ పూర్వ అధ్యక్షులు వంగరి రవి, దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, గోసికొండ సుధాకర్, రామాచార్యులు, చిలుపూరి సురేష్, మౌటం శ్రీనివాస్, వేముల నాగరాజ్, సుల్తానా, సమ్మక్క, కూరపాటి రోజా, మంచాల సృజన, కోలా కవిత, విరాటి ప్రకాష్ రెడ్డి, గంగిడి ధర్మారెడ్డి, భాస్కర్, విక్కి, అశోక్, గడ్డం భాస్కర్ తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## దోనె గుట్టలో..

వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వయంభువుగా ఉత్తర ముఖంగా దర్శనమిస్తున్న శ్రీ దోనెగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్రంలో ఉదయం 5.30 గంటలకు నిర్వహించిన ఉత్తర ద్వార దర్శనం శోభాయమానంగా జరిగింది. తదనంతరము స్వామివారు పల్లకి సేవలో ఊరేగింపుగా గిరి ప్రదక్షిణ నిర్వహించారు. తులసి అర్చనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గ్రంధి సూర్యనారాయణ, బాల భాస్కర సత్యవతి, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు, ఇతర ముఖ్య సేవకులు, అర్చకులు రమణాచార్యులు, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఉర్సు గుట్టపై..

ముక్కోటి ఏకాదశి మహా పర్వదినం సందర్భంగా ఉర్సుగుట్టపై ఉన్న శ్రీ రంగనాయక గోదాదేవి దేవాలయాన్ని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశించి స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. వేలాది మంది భక్తులు ఉత్తరం ద్వారమునుండి ప్రవేశించి స్వామివారిని దర్శించుకొని పండ్లు పూలు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అయ్యగార్లు వరియోగుల హరిప్రసాద్, వరియోగుల లక్ష్మీప్రసాద్ ల మంత్రోచ్చరణతో ఆలయ ప్రాంగణం గోవింద నామ స్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ బత్తిని నవీన్, ధర్మకర్త వంగరి సురేష్, అభివృద్ధి కమిటీ సభ్యులు తౌటు జ్యనదేవ్, గట్ల నరేందర్, అడ్డగట్ల జ్ఞానేశ్వర్, మరుపల్ల గౌతం తదితరులు పాల్గొన్నారు.



## శాయంపేటలో..

**వరంగల్ వాయిస్, శాయంపేట :** శాయంపేట మండల కేంద్రంలోని శ్రీ మచ్చ గిరి స్వామి, శివ మార్కండేయ దేవాలయాలలో మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, మార్త రాజులు ఉత్తర ద్వారా దర్శనాన్ని ఏర్పాటు చేసి భక్తులకు స్వామివారిని దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారిని పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుండే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకున్నారు.



3
WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
మంగళవారం, డిసెంబర్ 30, 2025

# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**వరంగల్ వాయిస్, జనగామ :** విద్యార్థుల సమగ్ర వికాసానికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం ధర్మకంచ మినీ స్టేడియంలో జిల్లా స్థాయి పీఎంశ్రీ పాఠశాలల విద్యార్థుల క్రీడా పోటీలను ఆయన ఘనంగా ప్రారంభించారు. ముందుగా కలెక్టర్ జ్యోతిప్రజ్వలన చేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. పీఎంశ్రీ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పించిందని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కోసం ఆటలు ఆడటం తప్పనిసరి అని పేర్కొన్నారు. తోటి క్రీడాకారుల ప్రదర్శనను గమనిస్తూ, క్రీడల్లోని మెలకువలను నేర్చుకోవాలని సూచించారు. ప్రారంభోత్సవం అనంతరం కలెక్టర్ స్వయంగా క్రీడా జట్ల వద్దకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ, గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తితో ఆడటం ముఖ్యమని ప్రోత్సహించారు. ఈ క్రీడా వేడుకల్లో జిల్లా విద్యాశాఖ ఏడీ సత్యనారాయణ మూర్తి, సీఎంఓ నాగరాజు, ఎస్జీఎఫ్ సెక్రెటరీ గౌర్సింగ్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో ప్రాణాలు ముఖ్యం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా జరుపుకోవాలి కానీ, మద్యం మత్తులో అతిగా ప్రవర్తించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏషబోయిన సాంబయ్య యాదవ్ హితవు పలికారు. మంగళవారం వరంగల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన యువతకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ఆదాయం కోసం మద్యం షాపులను అర్ధరాత్రి వరకు అనుమతించినప్పటికీ, దానిని యువత ఆసరాగా చేసుకోకూడదని ఆయన కోరారు. మద్యం సేవించి బైక్‌లు, కార్లు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుక కుల సంఘం జిల్లా అధ్యక్షులు, సామాజిక న్యాయ వేదిక ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. వేడుకలు సజావుగా, శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. అతివేగం, అజాగ్రత్త వల్ల కుటుంబాలకు తీరని లోటు మిగులుతుందని, యువత బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ వేదిక ప్రతినిధులు పులిచేరు కన్న, గరిగే శ్రీను, గాదం అనిల్ యాదవ్, మొగిలిచర్ల శ్రావణ్, జూలూరి కృష్ణ, శుద్ధకరణ్, కమ్మ రామ్మోహన్, రాయబోల్లం భారత్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆల్ షాప్ గుమస్తాల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పాత బీట్ బజార్‌లోని కిరాణం షాపుల గుమస్తాల సమక్షంలో 2026 నూతన సంవత్సర 'లేబర్ హాలిడే' ప్యాకెట్ క్యాలెండర్‌ను మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షులు, ఏఐసీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం రామస్వామి మాట్లాడుతూ గుమస్తా కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కల్పించిన హక్కులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన 9 జాతీయ పండుగ సెలవులను తప్పనిసరిగా అమలు చేయాలి. నెలలో నాలుగు ఆదివారాలు, మూడు అదనపు సెలవులు వాడుకోవాలని, ఒకవేళ సెలవు రోజుల్లో పని చేస్తే రెట్టింపు వేతనం చెల్లించాలని కోరారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా గుమస్తాలకు నెలకు కనీసం రూ.26,000 వేతనం ఇవ్వాలని, బోనస్, సర్వీస్ బెనిఫిట్స్, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని యాజమాన్యాలను డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్ కార్మికులకు శాపంగా మారాయని ఆయన విమర్శించారు. 8 గంటల పని దినం అమలు కోసం, కార్మిక హక్కుల రక్షణ కోసం గుమస్తాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక నేతలు యాదగిరి, కుమార్, గోపాల్, శ్రీనివాస్, రఘు, మనోహర్, మురళి, వెంకటేష్, యాకయ్య, రమేష్, సాంబయ్య, పూర్ణచందర్, మల్లయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.

# వైభవంగా ఉర్సు దర్గా ఉత్సవాలు

◆ ఏర్పాట్లను పరిశీలించిన మరుపల్ల రవి



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** జనవరి మాసంలో జరగనున్న చారిత్రాత్మక ఉర్సు దర్గా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు వరంగల్ మహా నగర పాలక సంస్థ అన్ని ఏర్పాట్లు చేస్తోందని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపారు. మంగళవారం ఆయన దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా, శానిటరీ సూపర్వైజర్ గోల్కొండ శ్రీనులతో కలిసి దర్గా ప్రాంగణం, గడి ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ల ప్రత్యేక సహకారంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపడుతున్నట్లు వివరించారు. దర్గా గడి ప్రాంతంలో పెరిగిన పిచ్చి మొక్కలను కార్మికులతో తక్షణమే తొలగింపజేస్తామని హామీ ఇచ్చారు. దర్గా పరిసరాల్లో ఎగుడుదిగుడుగా ఉన్న రహదారులపై డస్ట్ పోయించి, భక్తుల నడకకు అనువుగా సమాంతరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా మాట్లాడుతూ.. జనవరి 11, 12, 13 తేదీలలో జరిగే ఈ ఉత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది భక్తులు వస్తారని తెలిపారు. వచ్చే భక్తులకు తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక వసతుల్లో లోటు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ సూపర్వైజర్ గోల్కొండ శ్రీను, ముస్లిం మైనారిటీ నాయకులు ఎండీ చాంద్ పాషా, అహమద్, నబి, అంజద్, ఇస్మాయిల్, బిలాల్, జవాన్లు కృష్ణ, ఆదాం, రమేష్ పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ



**వరంగల్ వాయిస్, దామెర :** గొర్రెలు, మేకల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నట్టల నివారణ మందులను గొర్రె కాపరులు సద్వినియోగం చేసుకోవాలని తక్కళ్లపాడు గ్రామ సర్పంచ్ దాడి వసంత పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండ జిల్లా దామెర పశువైద్యశాల ఆధ్వర్యంలో తక్కళ్లపాడు గ్రామంలో జీవాలకు ఉచితంగా నట్టల నివారణ మందులను త్రాగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మందులు త్రాగించడం వల్ల జీవాలలో రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు, అవి వేగంగా ఎదిగే అవకాశం ఉంటుందని సర్పంచ్ తెలిపారు. గ్రామంలోని సుమారు 643 గొర్రెలు, మేకలకు పశువైద్య సిబ్బంది నట్టల నివారణ మందులు వేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గొర్రెల షెడ్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను రైతులు వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో దామెర వీఎల్వో గంధం లక్ష్మణ్, దాడి రమేష్, ఉపసర్పంచ్ బండారి ప్రభాకర్, వార్డు సభ్యులు గుడిసె కొమరమ్మ, గోగుర ప్రసాద్, దాడి కిరణ్, కొత్తపల్లి మల్లేష్‌తో పాటు గొర్రె కాపరులు బొడ్డు మల్లయ్య, రవి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను కలిసిన సర్పంచ్ దంపతులు



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల పరిషత్ కార్యాలయంలో గణపురం ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్‌ను గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక-శ్రీనివాస్ దంపతులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవోను వారు శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయిలు పంపిణీ చేశారు. సన్మానం అనంతరం సర్పంచ్ రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ.. గణపురం గ్రామపంచాయతీ అభివృద్ధికి, స్థానిక సమస్యల పరిష్కారానికి మండల పరిషత్ కార్యాలయం నుండి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని ఎంపీడీవోకు విజ్ఞప్తి చేశారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తామని వారు పేర్కొన్నారు. సర్పంచ్ విన్నపంపై ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ సానుకూలంగా స్పందించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు, కనీస సౌకర్యాలు అందించే విషయంలో తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## ఉపాధి హామీ పనుల ప్రారంభం



**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** మండలంలోని ముల్కలపల్లి గ్రామ శివారులో గల కాలువ పూడికతీత పనులను మంగళవారం గ్రామ ఉపసర్పంచ్ నీలం రాజు కురుమ ప్రారంభించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా కాలువలోని పూడికను తొలగించడం, అడ్డుగా ఉన్న చెట్లను తొలగించే పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ నీలం రాజు మాట్లాడుతూ.. కూలీలందరూ ఫీల్డ్ అసిస్టెంట్ సూచించిన కొలతల ప్రకారం పనులను నిర్వహించాలని కోరారు. అప్పుడే మస్టర్ల నమోదు సక్రమంగా జరిగి, అందరికీ పూర్తిస్థాయిలో వేతనాలు జమ అవుతాయని వివరించారు. అలాగే, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పని ప్రదేశంలో కూలీలకు అవసరమైన తాగునీటి సౌకర్యాన్ని ఫీల్డ్ అసిస్టెంట్ వెంటనే సమకూర్చాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ గాదం స్వరూప, వార్డు సభ్యులు దూడం శ్రీనివాస్, వెన్నం శ్రీనివాస్, పాడుగుల శివకృష్ణ, ఇనుగాల అనిల్, చిట్యాల మార్కెట్ డైరెక్టర్ ఓనపాకల లింగయ్య, కూలీలు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

◆ పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంస్థ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మహాసభల వాల్ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనవరి 5, 6, 7 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి 5న ఉదయం 11 గంటలకు హన్మకొండ ఏకశిలా పార్కు నుంచి ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహిస్తారు. అనంతరం ఆడిటోరియం ఆవరణలో బహిరంగ సభ జరుగుతుంది. ఈ సభకు పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి. శ్రీకాంత్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటుడు, దర్శకనిర్మాత ఆర్. నారాయణమూర్తి హాజరవుతారు. పీడీఎస్‌యూ పూర్వ అధ్యక్షులు పి.ప్రసాద్, సాధినేని వెంకటేశ్వరరావు, పూర్వ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, పీఓఎం జాతీయ నాయకురాలు వి.సంధ్య, జాతీయ నాయకులు పి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు ప్రసంగిస్తారు. అనంతరం అరుణోదయ వారి సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయి. జనవరి 6, 7 తేదీల్లో వరంగల్‌లోని అబ్బూస్ ఫంక్షన్ హాల్‌లో ప్రతినిధుల సభలు జరుగుతాయని వివరించారు. 6న జరిగే సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, జేఎన్‌యూ ప్రొఫెసర్ వికాస్ బాజ్‌పాయ్, మానవ హక్కుల వేదిక నాయకులు జీవన్ కుమార్ పాల్గొంటారు. 7న విద్యార్థి రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్తు కార్యచరణపై పలు తీర్మానాలు ఆమోదిస్తారు. అనంతరం నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకుంటారు. ఈ మహాసభలకు ఢిల్లీ, పంజాబ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం తదితర రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నట్లు నాయకులు తెలిపారు. విద్యార్థులు, మేధావులు, ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో ఆహ్వాన సంఘం నాయకులు రాచర్ల బాలరాజు, గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, బండి కోటేశ్వరరావు, బన్న నర్సింగం, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు గుర్రం అజయ్, మర్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతక విజేతకు అభినందనలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కోట హనుక్ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఇటీవల మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి క్రీడల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించి ఈ ఘనత సాధించాడు. ఈ విజయానంతరం మంగళవారం పాఠశాల ఆవరణలో కోట హనుక్, క్రీడా ఉపాధ్యాయుడు అనిల్‌లను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రావూరి మాధవి విద్యార్థిని అభినందిస్తూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాణించడం గర్వకారణమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయి పోటీలలో కూడా హనుక్ ఇదే స్ఫూర్తితో ఆడి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించింది. క్రీడల్లో రాణించడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు. ఈ అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్ కుమార్, రమేష్, రాజమౌళి, పోగు అశోక్, శైలజ, కరుణకుమారి, అనూష, గౌస్, రవీందర్ రెడ్డి, నరసయ్య, విశ్వప్రసాద్, పావని, మమత తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా ఎస్పీని కలిసిన బుద్ధారం సర్పంచ్



**వరంగల్ వాయిస్, గణపురం/ములుగు :** ములుగు జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్‌ను మంగళవారం బుద్ధారం గ్రామ నూతన సర్పంచ్ వీడిదినేని శ్రీలత–అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని కలిసి, ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసుల సహకారంపై వారు చర్చించారు. ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలు ఉంటూ గ్రామాభివృద్ధిలో పోలీసు శాఖ తోడ్పాటు ఉండాలని వారు కోరారు. సర్పంచ్ అభినందనలపై ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ, గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

## మండల అధికారులను కలిసిన నూతన ప్రజాప్రతినిధులు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సందడి నెలకొంది. శాయంపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు శాయంపేట ఎంపీడీవో, తహసీల్దార్, ఎస్ఐలను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులకు అధికారుల పూర్తి సహకారం కావాలని వారు ఈ సందర్భంగా కోరారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులతో పాటు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



**వరంగల్ వాయిస్, దామెర:** ప్రజలందరూ సమానమని, రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి అన్నారు. మంగళవారం దామెర మండంలోని ఒగ్లాపూర్ గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల, మత వివక్షత లేని సమాజ నిర్మాణానికి పౌర హక్కుల అమలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామాల్లో అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలకు తావు లేకుండా చూడాలని, అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు చట్టం పట్ల అవగాహన కలిగి ఉండటం వల్ల సత్వర న్యాయం పొందే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఉపసర్పంచ్ దినేష్, ఏఎస్ఐ రమేష్, ఆర్ఐ సంపత్ కుమార్, జీపీఓ హరిప్రసాద్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువత క్రమశిక్షణతో లక్ష్యాలను చేరుకోవాలి



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** యువత దేశానికి వెన్నెముక వంటిదని, ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో శ్రమించి తమ లక్ష్యాలను చేరుకోవాలని ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ధర్మసాగర్, వేలేర్ మండలాల 'బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్' ఘనంగా నిర్వహించారు. 'మేరా యువభారత్' వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ క్రీడల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, షటిల్, 100 మీటర్ల పరుగు పందెం వంటి పోటీలు నిర్వహించి, విజేతలకు ఎంపీడీవో అనిల్ కుమార్, ఎస్సై దిలీప్ ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, సన్మార్గంలో పయనించాలని కోరారు. ఆటల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో జిల్లా, రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా సమాజంలో గౌరవప్రదంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 'మేరా యువభారత్' వలంటీర్లు మండ రాజేష్, ఈసంపల్లి రమేష్, పీడీ శ్రీనాథ్, కళాశాల అధ్యాపకులు ప్రభాకర్, భాస్కర్, గణేష్, వేణు, గోపాలకృష్ణ, బాబురావు, మంజుల, రవళి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువతీ యువకులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వరంగల్‌లో డీసీసీ అధ్యక్షుడు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యారాణిని కలిసి వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల సాధనకై అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, అక్కడి నుంచి ప్రధానమంత్రి వద్దకు అఖిలపక్ష బృందాన్ని తీసుకువెళ్లి ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రాబోయే శాసనసభ సమావేశాల్లో దీనిపై చర్చించి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందుకున్న డీసీసీ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, బీసీల పోరాటాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ.. వినతి పత్రాన్ని వెంటనే ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు వలబోజు వెంకన్న, ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, సహాయ కార్యదర్శి బొట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు 'ఆల్ ఇన్ వన్' పుస్తకాల పంపిణీ

**◆ లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో వితరణ**



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట/ఇల్లందు :** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లయన్ వంగరి వేణుగోపాల్ కూతురు వంగరి సాన్వి పుట్టినరోజును పురస్కరించుకుని మంగళవారం ఇల్లందు (వర్ధన్నపేట) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న 45 మంది విద్యార్థులకు ఉచితంగా 'ఆల్ ఇన్ వన్' స్టడీ మెటీరియల్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన కోరారు. చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని, ఎన్నో కొత్త విషయాలను వివరిస్తూ వారిని ఉత్తేజపరిచారు. తమ కుటుంబ వేడుకలను ఆడంబరాలకు పోకుండా, పేద విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలను పంపిణీ చేయడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు వంగరి వేణుగోపాల్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వరంగల్ స్పోర్ట్స్ అధ్యక్షులు లయన్ గుండేటి రమణయ్య, సెక్రటరీ లయన్ గౌరీశెట్టి ప్రవీణ్, పాస్ట్ జోన్ చైర్ పర్సన్ లయన్ బేలా పూర్ణచందర్, వైస్ ప్రెసిడెంట్ లయన్ పోశాల సురేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యం

**జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం**

**2026-27 సంవత్సరానికి సాగు పెట్టుబడి నిర్ణయం**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక సుబేదారిలోని వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో మంగళవారం జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ (డీఎల్ టీసీ) సమావేశం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి బి.రవీందర్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) కోసం వివిధ పంటల సాగుకు అవసరమయ్యే రుణ పరిమితులను ప్రాథమికంగా నిర్ణయించారు. జిల్లాలోని రైతులు సాగు చేసే వివిధ పంటలకు, ఉద్యానవన, పట్టుపురుగుల పెంపకం, మత్స్య సంపద మరియు పశుసంవర్ధక రంగాలకు అందించాల్సిన రుణ మొత్తాన్ని శాస్త్రీయంగా చర్చించి ఖరారు చేశారు. ఈ ప్రతిపాదనలను రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ ఆమోదం కోసం పంపనున్నట్లు అధికారులు తెలిపారు. తద్వారా రైతులకు సకాలంలో అవసరమైన పెట్టుబడి సాయం అందేలా చర్యలు తీసుకోనున్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం/ఏజీఎం ఎల్. చంద్రశేఖర్, డీసీసీ బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎండి. వజీర్ సుల్తాన్, జీఎం ఉషశ్రీ, డీజీఎం అశోక్, ఏజీఎం మధు పాల్గొన్నారు. వీరితో పాటు ఉమ్మడి జిల్లా వ్యవసాయ అధికారులు, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, మత్స్య శాఖ, పశువైద్య మరియు మార్కెటింగ్ శాఖల అధికారులు హాజరయ్యారు. బ్యాంకింగ్ రంగం నుండి ఎల్డీఎం, రీజినల్ బ్యాంక్ అధికారులు, పరిశోధన విభాగం నుంచి ఆర్ఏఆర్ఎస్, కేవీకే శాస్త్రవేత్తలు తమ సూచనలను అందించారు. ప్రగతిశీల రైతులు కూడా ఈ సమావేశంలో పాల్గొని సాగు ఖర్చులపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# షెల్టర్ హోమ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** షెల్టర్ హోమ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆవరణ (మెటర్నిటీ హాస్పిటల్) లో నూతనంగా నిర్మితమవుతున్న పట్టణ నిరాశ్రయుల కేంద్ర (షెల్టర్ హోమ్) పనులను కమిషనర్ మంగళవారం క్షేత్ర స్థాయిలో సందర్శించి నిర్మిత పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమర్థవంతంగా పనులు నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ పనులను ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేసి పెండింగ్ లో ఉన్న పెయింటింగ్, సానిటరీ, ఎలక్ట్రికల్ పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఈఈ రవి కుమార్, టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం

**● కన్నులపండువగా ఉత్తర ద్వార దర్శనం**

**● బ్రహ్మోత్సవాలకు పోటెత్తిన భక్తులు**



**వరంగల్ వాయిస్, చిట్యాల :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్ పాక గ్రామంలోని ప్రసిద్ధ చారిత్రక ఆది ఏకశిలా క్షేత్రమైన శ్రీ సర్వతోభద్ర దేవాలయంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.

### ఆధ్యాత్మిక వేడుకల సందడి

ఉదయం నుండే ఆలయంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, హోమం వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి ఎదుర్కోలు ఉత్సవం, కళ్యాణ మహోత్సవం కన్నులపండువగా సాగాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని తమ కోరికలు నెరవేర్చాలని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

### నాలుగు యుగాల చరిత్ర కలిగిన క్షేత్రం

ఈ సందర్భంగా సర్పంచ్ నక్క భాస్కర్, ఆలయ కమిటీ చైర్మన్ కట్టెకోళ్ల పెద్దముండయ్య మాట్లాడుతూ.. నైన్ పాక సర్వతోభద్ర ఆలయం నాలుగు యుగాల చరిత్ర కలిగిన అతి ప్రాచీనమైన క్షేత్రమని కొనియాడారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కోలాట ప్రదర్శనలు, ఆటపాటలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయని, భక్తుల సందడితో ఆలయ ప్రాంగణంలో సంబరాలు అంబరాన్ని తాకాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కాసు రమా రవీందర్, బుర్ర చంద్రకళ రవీందర్ గౌడ్, కాసం మాధవి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కట్టెకోళ్ల రమేష్ పాల్గొన్నారు. ఆస్థాన అర్చకులు పెండ్యాల ప్రభాకరాచార్యులు పర్యవేక్షణలో వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మండల పరిధిలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేశారు.

# గణపురం కోట గుళ్లలో వైకుంఠ ఏకాదశి పూజలు



**వరంగల్ వాయిస్, గణపురం :** కాకతీయుల అపురూప శిల్పకళా సంపదకు నిలయమైన గణపురం (కోట గుళ్లు) క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు కన్నులపండువగా జరిగాయి. మంగళవారం ధనుర్మాస శుక్ల ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని, కోట గుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయ ప్రాంగణంలోని గ్రామ దేవతలకు విశేష అర్చనలు నిర్వహించారు. ప్రతినెల నిర్వహించే సంప్రదాయ పూజల్లో భాగంగా, ఈ పవిత్ర ఏకాదశి నాడు గ్రామ దేవతలకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా కాళేశ్వర త్రివేణి సంగమం నుండి తెచ్చిన పవిత్ర జలాలతో దేవతామూర్తులకు జలాభిషేకం చేయడం విశేషం. అనంతరం అమ్మవార్లను పట్టువస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు శాస్త్రోక్తంగా ఈ పూజా కార్యక్రమాలను జరిపించారు. ఈ వేడుకలో పరిరక్షణ కమిటీ సభ్యులు మరియు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తి గీతాలతో, ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది.

# ఉచిత వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని తక్కళ్ల పహాడ్ గ్రామంలో మంగళవారం శ్రీ శరణ్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో ప్రముఖ యూరాలజీ నిపుణులు డాక్టర్ బీవీ.రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ పూర్ణ పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మూత్రపిండ సంబంధిత సమస్యలు, సాధారణ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న సుమారు 200 మందికి పైగా గ్రామస్తులకు ఉచితంగా పరీక్షలు చేసి, అవసరమైన మందులు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ జి.రాకేష్, ల్యాబ్ టెక్నీషియన్లు ఇతర వైద్య సిబ్బంది చురుగ్గా పాల్గొని సేవలు అందించారు. వైద్య శిబిరాన్ని సర్పంచ్ దాడి వసంత రమేష్, ఉప సర్పంచ్ బండారి ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుడిసె కొమరమ్మ సైదులు, కొత్తపల్లి మల్లేష్, గోగూర ప్రసాద్, దాడి కిరణ్‌లతో పాటు రాజకీయ నాయకులు కొత్తపల్లి మొగిలి, కొత్తపల్లి మహేందర్, దాడి సంపత్, దాడి బిక్షపతి, దాడి సుధాకర్, సార రాజు, దాడి శరబంధం, వేల్పుల సంపత్, గోంగూర రమేష్, దాడి నాగరాజు, కేతనబోయిన నాగరాజు, యూత్ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈజీఎస్ సిబ్బందిపై జరిమానాలను పునఃసమీక్షించాలి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి:** ఉపాధి హామీ పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీల్లో సిబ్బందిపై విధించిన జరిమానాలను వెంటనే పునఃసమీక్షించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పర్వతగిరి మండల ఇంచార్జి గారె జయరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న రాజకీయ కక్షల నేపథ్యంలో కొందరు వ్యక్తులు ఇచ్చిన తప్పుడు సమాచారాన్ని సాకుగా చూపి, టెక్నికల్ అంశాల పేరుతో సిబ్బందిపై జరిమానాలు విధించడం సరికాదన్నారు. ఆడిటర్లు, డీఆర్పీలు (DRP) విధించిన ఈ జరిమానాలపై క్షేత్రస్థాయిలో మరోసారి నిష్పక్షపాతంగా విచారణ జరిపిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని కోరారు. బాధిత సిబ్బంది అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పలు కార్యక్రమాలకు హాజరైన మేడిశెట్టి రాములు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలో మంగళవారం మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలు సామాజిక, ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొని స్థానిక నాయకులను, కార్యకర్తలను పలకరించారు. ముందుగా అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ యశోదబాబు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మేడిశెట్టి రాములు ఆయనను పరామర్శించారు. యశోదబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, సరైన వైద్య సలహాలు పాటిస్తూ మనోధైర్యంతో ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మండల కేంద్రంలో మాజీ ఉపసర్పంచ్ ఆడోండ భిక్షపతి మనుమని పుట్టినరోజు వేడుకలకు ఆయన హాజరయ్యారు. చిన్నారికి మిఠాయిలు తినిపించి, నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని ఆశీర్వదించారు. ఈ పర్యటనలో ఆయన వెంట గంగాధర్ రావు, సురేందర్ రావు, సందెల నవీన్, కొండా వెంకన్న, బొట్ల వెంకన్న, సింగారపు రమేశ్, మహ్మద్ సర్వర్, గోనె సంపత్, కంటెం ఏకాంతం, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 'జీవో 252'లో సవరణలు చేయాలి

## మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే వినతి



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 252లో ఉన్న లోటుపాట్లను సరిదిద్ది, క్షేత్రస్థాయి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా సవరణలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం సమర్పించింది. రిపోర్టర్లతో పాటు డెస్క్ జర్నలిస్టులందరికీ వివక్ష లేకుండా బస్ పాస్‌లు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి. జీవోలో కేబుల్ టీవీ ఛానెళ్ల అక్రెడిటేషన్లపై ఉన్న అస్పష్టతను తొలగించాలి. గ్రేటర్ హైదరాబాద్ వంటి నగరాల్లో మండలాల వారీగా కాకుండా, ప్రధాన డేట్ లైన్ల ప్రాతిపదికన కార్డులు జారీ చేయాలి. సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లోనూ చిన్న పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాష అయినందున, గ్రేడింగ్‌లతో సంబంధం లేకుండా ఉర్దూ జర్నలిస్టులకు ప్రత్యేక కేటగిరీ కింద కార్డులు మంజూరు చేయాలి. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న తెలుగు మీడియా ప్రతినిధులు, వీడియో జర్నలిస్టులకు వారి కార్యాలయ సిఫార్సుల మేరకు కార్డులు ఇవ్వాలి. వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు కార్డుల కోసం నిర్దేశించిన వృత్తి అనుభవాన్ని కొంత తగ్గించాలి. టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, జీవోలోని లోటుపాట్లపై చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం సమాచార శాఖ కమిషనర్ ప్రియాంకను ప్రతినిధి బృందం కలిసి చర్చించగా.. అసెంబ్లీ సమావేశాల తర్వాత సంఘాల అభిప్రాయాలను స్వీకరించి తదుపరి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ బృందంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, కార్యదర్శులు కె.శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, కోశాధికారి ఎం.వెంకట్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఏ.రాజేష్, ఎండీ.గౌస్, హెచ్‌యూజే అధ్యక్షుడు శంకర్ గౌడ్, చిన్న పత్రికల సంఘం నాయకులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు

◆ పల్లవి మోడల్ స్కూల్‌లో క్రీడాకారుల సందడి

◆ హాజరైన ప్రముఖులు

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని అన్నారం పల్లవి మోడల్ స్కూల్‌లో మంగళవారం రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా క్రీడాకారులు తరలివచ్చారు. ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖాధికారి అల్లంధాసు బిక్షపతి, సర్పంచ్ గాడిపెల్లి మహేందర్, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. శ్రీనివాసులు, కార్యదర్శి సిహెచ్. ఐలయ్య లతో కలిసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం వారు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. పల్లవి పాఠశాల చైర్మన్ రాచకొండ అశోకాచారి మాట్లాడుతూ, క్రీడల్లో రాణించడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న స్పోర్ట్స్ కోటా రాయితీలను విద్యార్థులు వినియోగించుకోవాలని, ఇందుకు తల్లిదండ్రులు పూర్తి ప్రోత్సాహం అందించాలని కోరారు. రాష్ట్ర



నాయకులు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, షూటింగ్ బాల్ క్రీడ అభివృద్ధికి అసోసియేషన్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ పోటీలకు చక్కని వసతి కల్పించిన పల్లవి విద్యా సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడా వేడుకల్లో తహసీల్దార్ వెంకటస్వామి, ఏనుగుల రాకేష్ రెడ్డి, కల్లెడ పీఏసీఎస్ మాజీ చైర్మన్ మోటపోతుల మనోజ్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు గొల్లపెల్లి సంతోష్ కుమార్, కరెస్పాండెంట్ గంజి మహేందర్, డైరెక్టర్ రమేష్, స్పోర్ట్స్ హెచ్‌ఓడీ రాజు, ఏవో బైరీ అశోక్, అకౌంటెంట్ వర్మ, ఉపాధ్యాయులు జయంత్, రాజు, రవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన

◆ జిల్లాలోని పారిశ్రామిక, పని ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్

◆ వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ వాయిస్, క్రైం :** ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యపడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. ఆపరేషన్ స్మైల్ – 12 లో భాగంగా మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అధికారులు, పోలీసులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో అదనపు డీసీపీ ఎన్.రవి అధ్యక్షతన నిర్వహించిన సమన్వయ సమావేశంలో సీపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలు, షాపులు, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్, చైల్డ్ హెల్ప్ లైన్, స్కోప్, షేర్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. గతంలో ఆపరేషన్ స్మైల్ ముష్కాన్ కార్యక్రమం ద్వారా 339 బాలలను రెస్క్యూ చేశామని, 26 ఎఫ్ఐఆర్ లు, 160 ఐఆర్ లు నమోదు చేశామని తెలిపారు. పద్నాలుగు సంవత్సరాలలోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యజమానులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని, పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం యజమానులపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్ ఇన్ స్పెక్టర్ శ్యామ్ సుందర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వినోద, ఎన్సిఎల్పి డైరెక్టర్ బుర్ర అశోక్ కుమార్, బాలల సంక్షేమ సమితి చైర్మన్ లు ఉప్పలయ్య, వసుధ, సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారులు ఎస్.ప్రవీణ్ కుమార్, ఎల్. రవికాంత్, ఉమా, చైల్డ్ హెల్ప్ లైన్ కో–ఆర్డినేటర్స్ ఎస్.భాస్కర్, కల్పన, రవికుమార్, ఏహెచ్టీయూ ఎస్ఐ సుధాకర్, భాగ్యలక్ష్మి, సముద్దీన్, పీసీ శ్రీనివాస్, రాములు, ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ, ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, మై ఛాయిస్ ఫౌండేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ జన్ను క్రాంతి,



షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బి.జమున, డివిజన్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, కార్మిక శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### అధికారులపై నిరంతరం పర్యవేక్షణ..

స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరుపై పోలీస్ ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం సెంట్రల్ జోన్ కార్యాలయాన్ని సీపీ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో వరంగల్ ఏఎస్పీ శుభం, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ట్రైనీ ఐపీఎస్ అధికారి మనిషా నేహ్రా తదితరులు పాల్గొన్నారు.

### సంతోషాల నడుమ వేడుకలు..

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటలలోపు ముగించుకోవాలని సూచించారు. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఏర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుంచి ముందస్తూ అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదన్నారు.

# ఘనంగా జిల్లా స్థాయి 'మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్'

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రముఖ శాస్త్రవేత్త సర్ సీవీ.రామన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ జిల్లా స్థాయి 'మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్' ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఏవీవీ విద్యాసంస్థల ప్రాంగణంలో జరిగిన ఈ పోటీలకు జిల్లాలోని 13 మండలాల నుంచి మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన సుమారు 100 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఫోరం జిల్లా అధ్యక్షులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మెత్తింటి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కావటి కనకయ్య, రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, ఏవీవీ విద్యాసంస్థల సెక్రటరీ డాక్టర్ చందా విజయకుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్, కేజీబీవీ, రెసిడెన్షియల్ గురుకులాలు, మైనార్టీ విద్యాసంస్థల నుంచి వచ్చిన విద్యార్థులు ఈ పరీక్షలో తమ ప్రతిభను చాటారు.



వీరిలో అత్యంత ప్రతిభ కనబరిచిన తొమ్మిది మంది విద్యార్థులు హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన 50 మందికి పైగా గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొని పరీక్షను పారదర్శకంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ మూవీపై చైనా అక్కసు



బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. ఇటీవల సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయగా.. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. తెలంగాణకు చెందిన కర్నల్ బిక్కుమళ్ల సంతోష్‌బాబుతో పాటు 20 మంది మన సైనికులు వీరమరణం పొందారు. ఇదే ఈ కథకు మూలంగా తెలుస్తోంది. అయితే, దీనిపై తాజాగా చైనా అధికారిక మీడియా 'గ్లోబల్ టైమ్స్' అక్కసు వెళ్లగక్కింది. చైనాపై వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు చరిత్రను వక్రీకరిస్తున్నారంటూ నోరుపారేసుకుంది. ఈ మేరకు తమ సంపాదకీయంలో భారత సినిమాపై తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ చిత్రం జాతీయవాద మెలోడ్రామా అని చైనా ఆరోపించింది. గల్వాన్‌లో ఘర్షణలకు భారత బలగాలే కారణమంటూ తమ దేశాన్ని సమర్థించుకునే ప్రయత్నం చేసింది. భారత దళాలు అక్రమంగా తమ భూభాగంలోకి చొరబడి.. చైనా సైనికులపై దాడి చేశాయంటూ అసత్యాలు వల్లెవేసింది. ఐదేళ్ల క్రితం 2020 జూన్‌లో భారత్`చైనా సరిహద్దుల్లోని గల్వాన్ ప్రాంతంలో ఇరు దేశాల సైనికుల మధ్య భీకర ఘర్షణలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. భారత జవాన్లపై చైనా సైన్యం మెరుపుదాడికి దిగడంతో మన దళాలు ప్రతిదాడి చేశాయి. ఈ ఘర్షణలను ఆధారంగా చేసుకునే 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో సల్మాన్ ఖాన్.. కర్నల్ సంతోష్‌బాబుగా నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాకు అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రాంగద సింగ్ కథానాయిక. చావుకి భయపడడం ఎందుకు? అది అనివార్యం', 'సైనికులారా గుర్తుంచుకోండి.. మీకు గాయమైతే దాన్ని పతకంలా భావించండి. మృత్యువు ఎదురైతే వందనం చేసి 'ఈరోజు కాదు.. బహుశా మరోసారి' అని చెప్పండి అంటూ టీజర్‌లో సల్మాన్ చెప్పిన సంభాషణలు ఆకట్టుకున్నాయి.

# చిరంజీవి కామెడీ టైమింగ్‌ను చూస్తారు




**'మన శంకరవరప్రసాద్ గారు' పై అనిల్ రావిపూడి**

ఈ సంక్రాంతికి రానున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ఆడియన్స్‌ను కచ్చితంగా అలరిస్తాడని దర్శకుడు అనిల్ రావిపూడి భరోసాగా ఉన్నారు. ఆయన దర్శకత్వంలో చిరంజీవి హీరోగా తెరకెక్కుతోన్న చిత్రమిది. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా మూడో పాటను రిలీజ్ చేయనున్నారు. గుంటూరులో ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో అనిల్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. చిరంజీవిలో ఉన్న కామెడీ టైమింగ్ మరోసారి తెరపై చూస్తారు. ఆయన ఈ చిత్రం కోసం ఎంతో శ్రమపడి లుక్ మార్చుకున్నారు. ఇండస్ట్రీకి చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణ, నాగార్జున నాలుగు మూలస్తంభాలు. వీరిలో ఏ ఇద్దరు కలిసి నటించినా అది గొప్పగా ఉంటుంది. 'మన శంకరవరప్రసాద్ గారు'లో వెంకటేశ్, చిరంజీవి కలిసి సందడి చేస్తారు' అని చెప్పారు. సంక్రాంతి అంటేనే సినిమాల పండగ. ఈసారి 'రాజాసాబ్'తో సందడి మొదలవుతుంది. దానికోసం నేను కూడా ఎదురుచూస్తున్నా. వాళ్లు ప్రారంభించిన పండగ సందడిని మేం కొనసాగిస్తాం. సినిమాను ఆదరించాలా, లేదా అనేది ప్రేక్షకుల చేతుల్లోనే ఉంటుంది. రివ్యూలు వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే. వాళ్లను నేను ఎప్పుడూ తప్పు పట్టను. ప్రేక్షకులను అలరించడమే నా లక్ష్యం. పెద్ద హీరోల తర్వాతే మేము' అని అనడం ప్రభాస్ గొప్పతనానికి నిదర్శనం. అలా ఆలోచిస్తారు కాబట్టే ఆయన ఈరోజు పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగారు. మేమందరం 'రాజాసాబ్'ను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాం.

# రాజాసాబ్ పెద్ద మనసు

## రిద్ధికి చీర బహూకరించిన ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, రిద్ధి కుమార్ హీరోయిన్‌గా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్' పై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్లు, అప్‌డేట్స్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నాయి.ఈ క్రమంలో రీసెంట్‌గా హైదరాబాద్‌లో జరిగిన 'ది రాజా సాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్లో హీరోయిన్ రిద్ధి కుమార్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కో హీరోయిన్లు మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌తో కలిసి సందడి చేసిన రిద్ధి, వేదికపై మాట్లాడుతూ తాను కట్టుకున్న చీరను ప్రభాస్ గిఫ్ట్‌గా ఇచ్చారని చెప్పడంతో ఒక్కసారిగా హాల్ మొత్తం ఈలలు, చప్పట్లతో మార్మోగిపోయింది. ఈ విషయం సోషల్ మీడియాలో వేగంగా వైరల్ కావడంతో నెటిజన్లు తెగ చర్చించుకున్నారు. 'ప్రభాస్ భోజనాలే కాదు? చీరలు కూడా గిఫ్ట్ ఇస్తారా?', 'రిద్ధి అంత స్పెషల్ ఏంటి?' అంటూ సరదా కామెంట్లు పెట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో రిద్ధి కుమార్ ఆ చీర వెనుక ఉన్న కథను వివరించారు. మీకు బర్త్‌డే గిఫ్ట్ ఇవ్వాలనుకుంటున్నానని చెప్పాను. ఆయన ఓకే అన్నారు. అదే సమయంలో నాకు కూడా దీపావళి గిఫ్ట్ ఉందని చెప్పారు. సెట్స్‌కు వెళ్లేటప్పుడు నేను కర్ణుడి కథ ఆధారంగా శివాజీ సావంత్ రాసిన 'మృత్యుంజయ్' పుస్తకాన్ని గిఫ్ట్‌గా తీసుకెళ్లాను అని రిద్ధి వెల్లడిరచారు. కర్ణుడి నేచర్, ప్రభాస్ గారి నేచర్ చాలా సిమిలర్‌గా అనిపిస్తాయి. ప్రభాస్ అంటే రాజులాంటి వ్యక్తి. నేను బుక్ ఇచ్చినప్పుడు ఆయన సర్ప్రైజ్ అయ్యారు. ఆ తర్వాత 'కల్కి' సినిమా చూసినప్పుడు ఆ సింక్ నాకు ఇంకా బాగా అర్థమైంది. ఆ తర్వాత ప్రభాస్ గారు నాకు చీర గిఫ్ట్ ఇచ్చారు. అది చాలా లవ్లీగా ఉంది. మూడేళ్ల పాటు దాచిపెట్టుకున్నాను. ఇప్పుడు 'రాజా సాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అదే చీర కట్టుకున్నాను' అని చెప్పుకొచ్చారు. అయితే రిద్ధి కుమార్ ? ప్రభాస్ ఫ్రెండ్‌షిప్ ఇప్పటిది కాదు. ఇప్పటికే 'రాధేశ్యామ్' సినిమాలో కలిసి నటించిన ఈ జంట, ఇప్పుడు 'ది రాజా సాబ్' లో మరోసారి స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు.





# నా ఫిట్‌నెస్ రహస్యం రోజూ అది చేయడమే..



**వందో సినిమాపై నాగ్ ప్రత్యేక దృష్టి**

టాలీవుడ్‌లో ఎంతోమంది హీరోలు ఉన్నప్పటికీ గ్రీకువీరుడు, మన్మధుడు, కింగ్ అనగానే గుర్తొచ్చేది మాత్రం నాగార్జునే. 66 ఏళ్ల వయసులోనూ ఫిట్‌గా కనిపిస్తూ యంగ్ హీరోలకు పోటీనిస్తుంటారు. తాజాగా ఆయన ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ సీక్రెట్ పంచుకున్నారు. తాను ఎప్పుడూ కడుపు మాడ్చుకొని డైటింగ్ చేయలేదు. వేళకు తింటాను. దానితో పాటు రోజూ కచ్చితంగా ఉదయం వ్యాయామం చేస్తాను. ఇప్పటికి 45 ఏళ్లుగా నేను జిమ్ చేస్తున్నాను. ఏరోజూ కూడా మిస్ అవలేదు. ఎప్పుడైనా ఆరోగ్యం బాలేక.. వెళ్లలేని పరిస్థితుల్లో ఉంటే తప్ప మిగతా రోజుల్లో కచ్చితంగా జిమ్‌కు వెళ్తా. అన్నిటికంటే ముఖ్యంగా నేను ఏ విషయాన్నైనా పాజిటివ్‌గా తీసుకుంటాను. ఎలాంటి సమస్య అయినా నన్ను నేను నిరుత్సాహపరుచుకోను అని చెప్పారు. ఇక 2025 గురించి నాగార్జున మాట్లాడుతూ తాను ఈ ఏడాది ఎంతో ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. కెరీర్ పరంగానే కాకుండా పర్సనల్‌గానూ చాలా సంతోషంగా ఉన్నానన్నారు. ఇంతకుమించి తానేం కోరుకోవడం లేదన్నారు. ఈ సంవత్సరం అఖిల్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారని.. అలాగే నాగచైతన్య` శోభిత ఒక్కటై ఏడాది పూర్తయిందన్నారు. వాళ్లను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. నాగార్జున కెరీర్ విషయానికొస్తే.. ఈ ఏడాదిలో ఆయన రెండు సినిమాల్లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన 'కూలీ'లో ఆయన నటించిన సైమన్ పాత్రకు మంచి ఆదరణ సొంతమైంది. అలాగే కుబేరలో మాజీ సీబీఐ అధికారి దీపక్‌తేజ్‌గా కనిపించి మెప్పించారు. ప్రస్తుతం తన 100వ సినిమా పనుల్లో నాగార్జున బిజీగా ఉన్నారు.













## గణపురం రామాలయంలో..

**వరంగల్ వాయిస్, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవం వైభవంగా జరిగింది. ధనుర్మాసంలో అత్యంత పుణ్యకరమైన ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ పరిసరాల్లో పండుగ వాతావరణం కనిపించింది. మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అర్చకులు ముసునూరి నరేష్ స్వామివారికి తులసీమాలలు, పుష్పమాలెలతో ప్రత్యేక అలంకారం చేసి పూజలను ఘనంగా నిర్వహించారు. ఉత్తర ద్వారంగా స్వామివారు వైకుంఠ ప్రవేశ దర్శనం ఇవ్వగా, ఉదయం నుంచే భక్తులు స్వామివారి దివ్య దర్శనం కోసం ఆసక్తిగా ఎదురుచూశారు. 'ఓం శ్రీ రామాయ నమః' నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. మహిళలు, వృద్ధులు, యువకులు, చిన్నారులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. స్వామివారి సేవలో పాలుపంచుకోవడం తమకు ఆధ్యాత్మిక ప్రశాంతిని కలిగించిందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.



## శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో..

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో స్వామి వారు ఉత్తర ద్వారందారా దర్శనం ఇచ్చారు. ఈ ఒక్క ఏకాదశిని మూడు కోట్ల ఏకాదశిలతో సమానం అని పురాణాలూ చెబుతున్నాయి. అందుకే ఈ రోజును ముక్కోటి ఏకాదశి అంటారు. ఈ రోజు దర్శనం చేసుకుంటే 33 కోట్ల దేవతలను దర్శనం చేసుకున్నట్టు. ఈ రోజు శివుడు హాలహాలం మింగాడు. మహాభారత యుద్ధంలో శ్రీ కృష్ణుడు అర్జునుడికి భగవత్గీత ఉపదేశం చేసాడని విశ్వసం. వందలాది మంది భక్తులతోపాటు ఆరుట్ల గోపాలచారి, ప్రదీపాచార్యులు, కమిటీ సభ్యులు, మహిళ భక్త బృందం పాల్గొన్నారు.



## దుబాసి నవీన్ కు సన్మానం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** హనుమకొండ జిల్లా దామెర మండలం దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ దుబాసి నవీన్ ను ప్రవాస భారతీయుడు, గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ మీడియా చైర్మన్ ముంద్రాతి రాము ఘనంగా సన్మానించారు. మంగళవారం హనుమకొండలోని వరంగల్ వాయిస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రాము ఆయనను శాలువాతో సత్కరించి బోకేనా అందజేశారు. ఈ సన్మానోత్సవ కార్యక్రమంలో ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, జర్నలిస్టులు సామల సూర్య ప్రకాష్, గోలి రవి, ఉస్నగిరి శ్రీకాంత్, ప్రముఖ న్యాయవాది ఎస్.రాజేంద్రప్రసాద్, పెంచాల గోపాల్, కుసుమ అశోకు, కుసుమ సూర్య కిరణ్, కనుకుంట్ల రఘు, ముంద్రాతి సుధాకర్, చుంచునాగరాజు, ముంద్రాది కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తిని శాలువాతో ముంద్రాతి రాము ఘనంగా సత్కరించారు.

# ఆందోళన వద్దు.. సరిపడా యూరియా ఉంది

☐ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లాలో యాసంగి అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. యూరియా ఎరువుల పంపిణీపై ఆమె మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. యాసంగి 2025– 26 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా, అన్ని పంటలు కలిపి 1,12,345 ఎకరాలు నేటి వరకు సాగులో ఉన్నాయని, గత యాసంగిలో ఇప్పటికే 12,543 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందించడం జరిగిందన్నారు. ఈ యాసంగిలో ఇప్పటివరకు 14,375 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందజేశామన్నారు. ప్రస్తుతం జిల్లాలో డీలర్ల షాపులలో 434 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, మార్క్ ఫెడ్, వరంగల్ జిల్లాలో 5,700 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం 1,65,000 మెట్రిక్ టన్నుల యూరియా నిలువలు ఉన్నాయని, రైతులకు అవసరమున్న మేరకు, పంట దశలకు అనుకూలంగా, పంటల విస్తీర్ణం వారీగా నిరంతరంగా ఎలాంటి కొరత లేకుండా యూరియా సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. రైతుల కొరకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి అన్ని యూరియా విక్రయ కేంద్రాలు, షాపులు తెరిచి ఉంటాయని, అదనపు యూరియా కౌంటర్లు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE. EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com